

రెండు ప్రశంసా పత్రాలు.. రివార్డు అందుకున్న ఎస్ఐ కోటయ్య

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 29 శనివారం సంపుటి : 28 సంచిక : 156

# మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళ లోకం

## - ఖాళీ బిందెలతో రాస్తారోకో
## - గత వారం రోజులుగా మంచినీటికి కటకట..



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: వారం రోజుల నుంచి తాగేందుకు నీరు లేదు. నీటి కోసం అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు. మా సమస్యల పరిష్కరించే రాజకీయ నాయకుడు లేడు. ఇంకా ఎన్నాళ్ళు ఇలా అంటూ మహిళా లోకం మండిపడింది. ఖాళీ బిందెలతో రోడ్డుపై కొచ్చి రాస్తారోకో చేపట్టింది. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. అధికారులు స్పందిస్తారా? ఇంకాస్త ఉద్యమాన్ని ఉధృతం చేయాలా అంటూ మహిళలు ప్రభుత్వానికి గట్టిగానే హెచ్చరికలు జారీ చేశారు. ఇదంతా మండల కేంద్రమైన దోర్నాల లో శుక్రవారం జరిగింది. స్థానిక నటరాజ్ సెంటర్ నందు మహిళలు ధర్నాకు దిగారు. ధర్నా చేయటంతో స్థానిక నటరాజు కూడలి నందు భారీగా వాహనాలు ఆగి ట్రాఫిక్కు స్తంభించడం జరిగింది. దీంతో దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు ధర్నా స్థలానికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి వెంటనే మంచినీటి సమస్య లేకుండా ట్యాంకర్లు ఏర్పాటు చేసి సరఫరా చేయటం జరుగుతుందని, ధర్నాలు విరమించి సహకరించాలని కోరారు. అయితే గత వారం రోజుల నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ఏ ఒక్కరూ సరియైన రీతిలో స్పందించకపోవడంతో సమస్య తీవ్రంగా ఉన్నదని మంచినీరు లేకపోతే ఏ ఒక్క కార్యక్రమం నిర్వహించుట కష్ట సాధ్యం

## ప్రభుత్వ ఆస్తి ధ్వంసం కేసులో వ్యక్తికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన కేసులో ముద్దాయి కి మార్కాపురం న్యాయస్థానం నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. దోర్నాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులో శుక్రవారం మార్కాపురం అసిస్టెంట్ సెషన్స్ వాదోపవాదాలు విన్న తర్వాత తీర్పు వెల్లడించారు. దోర్నాలమండలం తుమ్మలబయలు కు చెందిన ముద్దాయి భూమని వెంకటేశం అలియాస్ సుబ్బారెడ్డి అను అతనికి నాలుగు సంవత్సరంలు జైలు శిక్ష మరియు 1000 రూపాయలు ఫైన్ విధించారు. 2017 సంవత్సరం నవంబర్ 11వ తేదీన కొర్రపోలు చెక్ పోస్ట్ వద్ద పై ముద్దాయి మద్యం సేవించి చెక్ పోస్ట్ డ్యూటీలో ఉన్న షేక్ ఖాజాముద్దీన్, చక్రాల కోటిలింగం, అమ్మి రెడ్డి రామిరెడ్డి లతో గొడవపడి చెక్ పోస్ట్ లో ఉన్న సిసి కెమెరాలు ఫర్నిచర్ ని ధ్వంసం చేయడమే కాక చక్రాల కోటిలింగమును గొడ్డలితో నరికి గాయపరచగా వారు దోర్నాల పిఎస్ నందు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ రామకోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ కేసులో శుక్రవారం మార్కాపురం కోర్టు నందు న్యాయమూర్తి బి దేవేందర్ రెడ్డి, ముద్దాయికి నాలుగు సంవత్సరముల జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయలు ఫైన్ వేశారు. ఏపిపి డి. గాంధీ రెడ్డి ఈ కేసును వాదించారు. ముద్దాయి ని నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## జూలై 1 న ఇంటి వద్దే ఫించన్ల పంపిణీ



అమరావతి: పెంచిన ఫించన్ల మేరకు రూ. 4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించన్ దారులకు ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## రెండు ప్రశంశా పత్రాలు.. రివార్డు అందుకున్న ఎస్ఐ కోటయ్య

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, పొదిలి : జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునిల్ చేతుల మీదుగా పొదిలి ఎస్ఐ  జి కోటయ్య శుక్రవారం రెండు ప్రశంసా పత్రాలను, రివార్డులు అందుకున్నారు. మొదటిది 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలక్షన్ విధులలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ పొదిలి మండలంలో ఎలక్షన్ ప్రక్రియను ప్రశాంతంగా జరిగే విధంగా చూసినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించడం జరిగింది. అదేవిధంగా 2017 వ సంవత్సరంలో అర్ధవీడు పోలీస్ స్టేషన్లో పాపినేని పల్లి  గ్రామంలో జరిగిన మర్డర్ కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారికి సహకరించిన విషయంలో ఆ కేసులో ముద్దాయి కి జీవిత ఖైదు పడినది. ఆ కేసులో దర్యాప్తు అధికారికి సహకరించి ముద్దాయి కి జీవిత ఖైదు పడటం లో ముఖ్య పాత్ర పోషించిన అప్పటి అర్ధవీడు ఎస్ఐ జి. కోటయ్య ని ప్రకాశం జిల్లా ఎస్పీ సుమిత్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళ లోకం

**మొదటి పేజి తరువాయి**

కనుక ఎవరు మా మొర ఆలకించలేదని ఆందోళన కారులు తెలిపారు. ఇటీవల ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తున్నటువంటి గుత్తేదారులు ట్యాంకర్లను ఆపడం కొత్త గుత్తేదారులు ముందుకు వచ్చి ట్యాంకర్లు పెట్టకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని వెంటనే సమస్యను పరిష్కరించి మంచినీరు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. దీంతో ఆందోళనకారులు ధర్నాలు విరమించారు. ఈ కార్యక్రమంలో దోర్నాలలోని పలు వార్డులనుండి మహిళలు భారీగా ఖాళీ బిందెలతో పాల్గొనడం జరిగింది.

## జూలై 1 న ఇంటి వద్దే ఫించన్ల పంపిణీ

**మొదటి పేజి తరువాయి**

నీరబ్ కుమార్ తెలిపారు.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉదయం 6 గం నుండి ఫించన్లు పూర్తి అయ్యే వరకూ పంపిణీ చేయాలని సూచించారు. ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు కేటాయించామని, అవసరం మేరకు ఇతర శాఖల ఉద్యోగులకు పురమాయిస్తామని పేర్కొన్నారు. 29 వ తేదీ శనివారం నాడే బ్యాంకుల నుండి నగదును డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధం కావాలని సూచించారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం



## పాపికొండల విహారయాత్రకు బ్రేక్

అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పాపికొండల విహారయాత్రను నిలిపి వేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల పాటు యాత్రను నిలిపి వేస్తున్నామన్నారు. ఆ తర్వాత పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవితో కూడిన ఈ పాపికొండల పర్వత శ్రేణి అందాలు ఆకట్టు కుంటాయి. గోదావరిపై లాంచీ ప్రయాణం, జలపాతాలు, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది.

## జవహార్ రెడ్డికి పోస్టింగ్..!



అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ మాజీ సీఎస్ జవహార్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆర్థికంగా వెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియమించింది. ఆయనతో పాటు మాజీ సీఎం జగన్‌వద్ద ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పూనం మాలకొండయ్య కు కూడా పోస్టింగ్ ఇచ్చింది.ఆయనను సాధారణపరిపాలన శాఖలోని జిపియం ,ఎఆర్ కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది.

## రూ. 189 కోట్లతో అన్న క్యాంటీన్ లు పునరుద్ధరణ




అగ్ని న్యూస్,అమరావతి: పేదల ఆకలి బాధలు తీర్చే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు తక్షణం రూ. 189.22కోట్లు అవసరమని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అంచనాలు వేసింది. ఆర్థిక శాఖకు పంపిన ప్రతిపాదనలకు ఆమోదం రాగానే పనులు ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. తొలి దశలో 183 క్యాంటీన్ల పునరుద్ధరణకు రూ. 189.22 కోట్లు అవసరమని ఇంజినీర్లు అంచనాలు వేసి ఆర్థిక శాఖకు నిధుల కోసం ప్రతిపాదించారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# తిరుమల లో శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణత్యాగానికైనా సిద్ధం

## - ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి



అగ్ని న్యూస్,తిరుమల: తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు.తిరుమలలోని విశాఖ శారదా పీఠం ఆక్రమణలను ఏపీ సాధు పరిషత్తు స్వామీజీలు పరిశీలించారు. అనంతరం శ్రీనివాసానంద సరస్వతి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారు. ఇక్కడ ఒక్కరికీ అన్నం పెట్టడం లేదు.. పూజలు చేయడం లేదు. 4 అంతస్తులకు అనుమతి ఇస్తే.. 6 అంతస్తుల నిర్మాణం చేపట్టారు. గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారు.10 వేల చదరపు గజాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం అని శ్రీనివాసానంద సరస్వతి హెచ్చరించారు.

# నేనూ బడికి పోతా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - యం ఈ ఓ లు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, విద్యయొక్క ప్రాముఖ్యతను గుర్తించాలని యర్రగొండపాలెం ఎంఈఓ పి.ఆంజనేయులు కోరారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టణంలో ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ బడి బయటి పిల్లలందరినీ బడిలో చేర్పించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్య లభిస్తుందని అన్నారు. పిల్లలందరూ చదివి అందనంత ఎత్తుకు ఎదిగినపుడు తల్లితండ్రులకు అంతులేని ఆనందం కలుగుతుంది. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం విద్యార్థి కిట్స్, మధ్యాహ్నం భోజనం లాంటి పథకాల గురించి వివరించారు. బడి బయటి విద్యార్థులు ఉంటే వారిని హాస్టల్లో, కేజీబీవీ లో చేర్పిస్తామని తెలియదేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 మల్లునాయక్, మాట్లాడుతూ బడి ఈడులో ఉండాల్సిన పిల్లలు బాలకర్మికులుగా ఉండరాదనీ, 5నుండి 18 సంవత్సరాల వారు బడిలోనే ఉండేలా చూడాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.పిచ్చిరావు, అధ్యక్షతన జరిగిన ర్యాలీలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సి ఆర్ యం టి లు పాల్గొన్నారు.



# మోదీ తో రాధిక శరత్ కుమార్ భేటీ

అగ్ని న్యూస్,న్యూఢిల్లీ: తమిళనాడుకు చెందిన ప్రముఖ నటులు శరత్ కుమార్, రాధిక దంపతులు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. తమ కుమార్తె, నటి వరలక్ష్మి వివాహానికి వారు ప్రధానిని ఆహ్వానించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా టికెట్‌పై రాధిక పోటీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఈ సందర్భంగా వారి మధ్య తమిళ రాజకీయాలు ప్రస్తావనకొచ్చాయి."నేను ఎన్నికల్లో చాలా బాగా పోరాడానని ప్రధాని మోదీ అన్నారు. మరింత చురుగ్గా ఉండాలని సూచించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే పనిచేయడం మొదలు పెట్టాలని చెప్పారు" అంటూ రాధిక ఓ జాతీయ మీడియా సంస్థతో వెల్లడించారు. తమిళనాడు ప్రజల కోసం చేయగలిగినదంతా చేస్తామని తామిద్దరం మోదీకి ప్రామిస్ చేశామని శరత్‌కుమార్ తెలిపారు. 2006లో రాధిక శరత్ కుమార్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. తన భర్త శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడీఎంకేలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ అదే ఏడాది అగ్ర నాయకత్వం వారిని తొలగించింది. 2007లో వారు ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి (ఎఐఎస్ఎంకె)పార్టీని స్థాపించారు. దానికి ఉపాధ్యక్ష హోదాలో ఆమె సేవలు అందించారు. కొద్దిరోజుల క్రితం ఆ పార్టీని భాజపా లో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమెకు కమలం పార్టీ టికెట్ దక్కింది. అయితే. ఈ ఎన్నికల్లో ఆమె ఓటమి పాలయ్యారు. మాణిక్కం ఠాగూర్‌ను విజయం వరించింది.ఇదిలా ఉంటే.. వరలక్ష్మి త్వరలో వివాహబంధంలో అడుగుపెట్టనున్నారు. మార్చి నెలలో ప్రముఖ గ్యాలరిస్ట్ నికోలయ్ సచ్‌దేవ్‌తో ఆమె నిశ్చితార్థం జరిగింది. ప్రస్తుతం వారి పెళ్లికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల ఇళ్లకు రాధిక-శరత్‌కుమార్, వరలక్ష్మి స్వయంగా వెళ్లి పెళ్లి పత్రికలు అందిస్తున్నారు.



# వైసీపీకి సినీ నటుడు అలీ రాజీనామా

అగ్ని న్యూస్,అమరావతి: వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు సినీ నటుడు అలీ ప్రకటించారు.గత ప్రభుత్వంలో ఆయనఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా పనిచేశారు. ఎన్నికల్లో పోటీ చేయదానికి కనబర్చినా టికెట్ దక్కలేదు.దీంతో అలీ వైసీపీ తరపున ఎన్నికల ప్రచారం లోనూ పాల్గొనలేదు. ఇప్పుడు పార్టీకి రిజైన్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది కి అభినందనల వెల్లువ



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం లో ఉన్న ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది కందుల వెంకటరెడ్డి, డి వెంకటేశ్వర్లును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత కు హాస్టల్ సిబ్బంది కృషికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యమ్ సుధాకర్, ఉపాధ్యాయులు గోసు శ్రీనివాసులు, చల్లా నాయుడు,భాస్కర్, ఆనంద్, రామయ్య పాల్గొన్నారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆశా వర్కర్స్ యూనియన్ కు ఆర్ధిక సహాయం



అగ్ని న్యూస్,పొదిలి: ఈనెల 30 నుంచి జూలై 1 వరకు ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ఆశా వర్కర్స్ శిక్షణ తరగతులు జరగనున్న నేపథ్యంలో యూనియన్ అద్యక్షులు రాఘవమ్మ, కార్యదర్శి కల్పన, నాయకురాలు పద్మ విజ్ఞప్తి మేరకు జనసేన నాయకులు వరికూటి నాగరాజు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును అందించారు. యూనియన్ నాయకులు తమవంతు సహాయం చేయాలని జనసేనాని అడగటంతో తన వంతు ఆర్దిక సహాయం అందించారు.తనకు చేతనైన సహాయం చేయాడానికి ఎప్పుడు ముందుంటానని ఆయన తెలిపారు.

## అంతర్గత బదిలీలకు శ్రీకారం చుట్టిన ఈఓ పెద్దిరాజు



అగ్ని న్యూస్,శ్రీశైలం: శ్రీశైల దేవస్థానంలో అంతర్గత బదిలీలతో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు ఈఓ పెద్దిరాజు.ఈ మేరకు ఆయన అంతర్గత బదిలీల ఉత్తర్వులు జారీ చేశారు.డీఈవో రమణమ్మకు అన్ని విభాగాల పర్యవేక్షణ బాధ్యతలు, జాబ్ చార్ట్ బాధ్యతలు అప్పగించారు.పలువురు ఏఈఓలకు స్థానచలం కలిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఆలయ ఏఈఓ గా ఎం.హరిదాసును కొనసాగించారు.ఏసీ చంద్రశేఖర్ రెడ్డికి అన్నదానం, ఆడిట్ బాధ్యతలు అప్పగించారు.ఏఈఓ ఎం ఫణిధర్ ప్రసాద్ కు రెవెన్యూ ,లీగల్ విభాగాలు కేటాయించారు.క్యూలైన్లు విభాగం ఏఈవోగా జి.స్వాములు కు బాధ్యతలు అప్పగించారు.ఏఈఓ బి.మల్లికార్జున రెడ్డికి కర్నూలు సమాచార కేంద్రం ,దత్తత దేవాలయాల బాధ్యతలు కేటాయించినట్లు ఈఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి.




## విభిన్న ప్రతిభావంతుల హక్కులపై అవగాహన సదస్సు

అగ్ని న్యూస్,మార్కాపురం: చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ల్యాంప్ సహకారంతో శుక్రవారం మార్కాపురం ప్రెస్ క్లబ్ లో నివేదిత రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ బి కళావతి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతుల హక్కుల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా రాహుల్ హాజరై మాట్లాడుతూ సమాజం ఇంకా మార్పు చెందాలని వికలాంగులు అనే పదాన్ని ఉపయోగించ కూడదని విభిన్న ప్రతిభావంతులు ,దివ్యాంగుల అని పిలవాలని వీరిలో ఒక నైపుణ్యత ఉంటుంది దాని ద్వారా వారు అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముద్రించిన ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపముల తో కూడిన విభిన్న ప్రతిభావంతులు హక్కులు , వారి అవసరాలు గురించి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. లాంప్ డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ హక్కులనేవి ప్రతి ఒక్కరికి సమానంగా ఉన్నాయని అయితే వాటిని పొందే విషయంలో దివ్యాంగులు వెనుకబడ్డారని కాబట్టి మా వంతు సహాయ సహకారాలు మేము అందిస్తున్నామని అంతేకాకుండా విద్య ,ఆరోగ్యము ,విషయంలో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తున్నామని, ఇలాంటిఅవగాహన సదస్సులు పలు జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. లాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ 2016 దివ్యాంగుల చట్టంలో పొందుపరిచిన 21 రకాలైన దివ్యాంగులు, వారికి ఉన్న హక్కులు, సదరం పింఛన్ మొబిలిటీ కి సంబంధించిన పరికరాలను ఏ విధంగా తీసుకోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ డిపో నుండి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తిగారు దివ్యాంగుల కన్స్ట్రక్షన్ ఫాస్ట్ లో మావంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ల్యాంప్ సిబ్బంది ఫ్రెండ్స్ నీడ్ సంస్థ వి బాలు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, విభిన్న ప్రతిభవంతులు పాల్గొన్నారు.



## ఎన్టిఆర్ భరోసా పెన్షన్ గొప్పతనాన్ని ప్రజలకు వివరించాలి

**- నియోజకవర్గ టీడీపీ కూటమి శ్రేణులకు ఎరీక్షన్ బాబు పిలుపు**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జులై 1 న టీడీపీ కూటమి ప్రభుత్వం ఇవ్వబోయే ఎన్ టి ఆర్ భరోసా పింఛను పథకం యొక్క గొప్పతనాన్ని పించన్ దారులకు వివరించే బాధ్యత మీరందరూ (టీడీపీ కూటమి శ్రేణులు) తీసుకోవాలనీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎలక్షన్ బాబు కోరారు. గతంలో చంద్రబాబు 200 ఉన్న పింఛన్ ని 10 రెట్లు పెంచి 2000 చేశారు. మొన్నటి జగన్ ప్రభుత్వం 2వేల నుండి 3 వేలకు పెంచుతామని చెప్పి ముక్కి మూలుగుతూ విడతలుగా వెయ్యిరూపాయలను 5 సంవత్సరాలకు పెంచారని అయితే తాజాగా చంద్రబాబు 3వేల పింఛన్ ను 4 వేలకు పెంచుతూ అదనంగా మరో మూడు నెలలకు రూ.1000 అనగా 3వేలు అసలు 4వేలు మొత్తం కలిపి 7000 రూపాయల పింఛన్ ను జులై 1వ తేదీన 65 లక్షల మంది పింఛన్ దారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున గత ప్రభుత్వం నేటి ప్రభుత్వంలో పించన్ దారులకు అందుతున్న ఫలాల గురించి,వ్యత్యాసాల గురించి, అభివృద్ధి గురించి చంద్రబాబు వారికి ఇచ్చిన గౌరవాన్ని వివరించాలని ఈ బాధ్యతను యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు తీసుకొని పింఛన్ దారులకు వివరించి ప్రతి ఒక్కరికి జులై 1వ తేదీన పింఛన్ అందే విధంగా చూసుకోవాలని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి

## - కలెక్టర్ ను కోరిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణము లో ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ లేక ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారు అని బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ అన్సారియాకు విన్నవించారు.ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచడానికి ప్లాట్ ఫారం అయిన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించి ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ శంకర్ ప్రకాశం జిల్లా కలెక్టర్ ని ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ లో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కలెక్టర్ సుముఖంగా ఉన్నానని సుముఖం వ్యక్తం చేయడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు.కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా బీజేపీ కార్య దర్శి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# లబ్ది దారుని ఇంటి వద్దకే పెన్షన్



అగ్ని న్యూస్, పొదిలి: జులై 1వ తేది ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ పంపిణీ ప్రారంభం అవుతుంది అని,2 వ తేదికల్లా పూర్తి స్దాయిలో పెన్షన్ పంపిణీ చేయాలని పంచాయతీ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయాల పంచాయతీ సెక్రటరీ,సిబ్బంది తో కమీషనర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు.లబ్దిదారులు వాలంటీర్లు ను కలవాల్సిన పనిలేదు అని,గ్రామంతరంలలో ఉన్నవారు తప్పనిసరిగా వచ్చి మీ ఇంటి వద్ద పెన్షన్ తీసుకోవాలి అని అన్నారు.ఈసందర్బంగా కమీషనర్ వారికి కొన్ని సూచనలు చేశారు. పెన్షన్ పంపిణి ముందు రోజే బ్యాంకులో నగదు డ్రా చేసుకోవాలని కోరారు. సిబ్బందికి కేటాయించిన క్లస్టర్ లను వెంటనే మ్యాపింగ్ చేసుకొవాలని ఏ లబ్దిదారుడు సచివాలయానికి రావల్సిన అవసరం ఉండకుడదని సూచించారు.ఉదయం 6 గంటలకల్ల సిబ్బంది తమ విధులకు హజరుకావలని కొరారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)